# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 37 | పేజీలు: 5 | వెల: రూ.4/- | సోమవారం 29 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## యుద్ధ భూమిలోనూ.. మైదానంలో ఫలితం ఒక్కటే: మోదీ



న్యూఢిల్లీ: (నమస్తే ఉదయం) దాయాది పాకిస్థాన్‌ను మట్టికరిపించి ఆసియా కప్‌నులో టైటిల్‌ను సొంతం చేసుకున్న టీమ్ ఇండియాను ప్రధాని మోదీ అభినందించారు. యుద్ధ భూమిలోనూ, మైదానంలో ఫలితం ఒక్కటే అని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. 'మైదానంలోనూ 'ఆపరేషన్ సిందూర్'. ఎక్కడైనా ఫలితం ఒక్కటే. ఇండియా గెలిచింది. భారత క్రికెటర్లకు అభినందనలు' అంటూ ట్వీట్ చేశారు.

### ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి

# సీఎం రేవంత్ శంకుస్థాపన

## పదేళ్లలో న్యూయార్క్‌ను మరిపించే నగరం నిర్మిస్తా

### సీఎం రేవంత్ రెడ్డి ధీమా

**చంద్రబాబు, వైఎస్ఆర్ భావితరాల కోసం ఆలోచించారు: సీఎం**

**రంగారెడ్డి జిల్లాలో ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి శంకుస్థాపన**

**ప్రాజెక్ట్‌పై వస్తున్న విమర్శలను ఖండించిన ముఖ్యమంత్రి**

**ఇది తన వ్యక్తిగత ఆస్తుల కోసం కాదని, భవిష్యత్ తరాల కోసమేనని స్పష్టీకరణ**



**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)**

తనకు పదేళ్లు సమయం ఇస్తే, ప్రపంచ ప్రఖ్యాత నగరం న్యూయార్క్‌ను మించిపోయేలా తెలంగాణలో ఒక అద్భుతమైన నగరాన్ని నిర్మించి చూపిస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపై కొందరు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించిన ఆయన, ఈ బృహత్తర ప్రాజెక్ట్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, రాష్ట్ర భవిష్యత్ తరాల ఉజ్వల భవిష్యత్తు కోసమేనని స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్ పేటలో ఆదివారం ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "విదేశాలకు వెళ్లి వచ్చిన ప్రతి ఒక్కరూ న్యూయార్క్, సింగపూర్, దుబాయ్ నగరాల గొప్పదనం గురించి చెబుతుంటారు. మనం ఇంకెన్నాళ్లు ఆ నగరాల గురించి మాట్లాడుకుంటూ ఉండిపోవాలి? అలాంటి ప్రపంచ స్థాయి నగరాన్ని

..మిగతా 2లో



### చెరువులను కబ్జా చేస్తే

# తాటా తీస్తా

### సీఎం రేవంత్ రెడ్డి

**నగరంలో 6 ఎస్టీపీల ప్రారంభం.. మరో 39 కొత్త ఎస్టీపీలకు శంకుస్థాపన**

**ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి.. 39 కొత్త ఎస్టీపీలకు శంకుస్థాపన**

హైదరాబాద్, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) చెరువులను కబ్జా చేస్తే సహించేది లేదని తాటాతీస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కబ్జాదారులను హెచ్చరించారు. హైదరాబాద్ మహా నగరంలో వంద శాతం మురుగు నీరు శుద్ధి చేసే లక్ష్యంతో చేపట్టిన ఎస్టీపీల ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అంబర్ పేట్ తో పాటు మరో 5 ఎస్టీపీలను మురుగు నీటి శుద్ధి కేంద్రాలను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వీటితో పాటు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 39 ప్రాంతాల్లో ఉన్న స్థానిక సంస్థల, గ్రామాల్లో ఎస్టీపీలు నిర్మించడానికి 972 ఎమ్మెల్డీల సామర్థ్యం గల మొత్తం 39 ఎస్టీపీలకు శంకుస్థాపన చేసారు.

జలమండలి ప్రధాన నగరం, జిహెచ్ఎంసి పరిధి సర్కిళ్లు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని యు ఎల్ బి లకు తాగునీటి సరఫరా , మురుగు శుద్ధి సదుపాయాలను 1450 చ.కి.మీ. పరిధిలో నిర్వహిస్తోంది.

**సీవరేజ్ వ్యవస్థ:**

ప్రస్తుతం జలమండలి, జిహెచ్ఎంసి ప్రధాన నగరంలోని పరిసర సర్కిళ్లలోని సీవరేజ్ వ్యవస్థను పర్యవేక్షిస్తోంది.

సీవరేజ్ పైప్‌లైన్ నెట్‌వర్క్ పొడవు: 10,753 కి.మీ.
మన్‌హోల్స్ సంఖ్య: 6.14 లక్షలు
పాత 25 ఎస్టీపీలు (2008-09)
సామర్థ్యం: 772 %మీణ
జిహెచ్ఎంసిలో మురుగు ఉత్పత్తి:
1950 ఎం.ఎల్.డి
గ్రేటర్ లో 20 ఎస్టీపీలు (2022%-%25):
మొత్తం సామర్థ్యం 1106 ఎం ఎల్ డి
హైదరాబాద్‌లో 100% మురుగు శుద్ధి కోసం 20 ఎస్టీపీలు (1106 ఎంఎల్ డి) నిర్మాణం చేపట్టారు.
వీటిలో 2 ఎస్టీపీలు (22 ఎంఎల్ డి) నవంబర్ 2023లో పూర్తి అయ్యాయి.
డిసెంబర్ 2023 తరువాత మరో 15 ఎస్టీపీలు (970.5 ఎం ఎల్ డి) పూర్తి చేసి ప్రారంభించారు.
పాత 772 ఎంఎల్ డి ం కొత్త ఎస్టీపీలు కలిపి మొత్తం 42 ఎస్టీపీలు (1764.8 ఎంఎల్ డి) అందుబాటులో ఉన్నాయి.
2025 అక్టోబర్ నాటికి మరో 3 ఎస్టీపీలు (113.5 ఎంఎల్ డి) పూర్తవుతాయి. మొత్తం 45 ఎస్టీపీలు (1878 ఎం ఎల్ డి) అవుతాయి.
ఇవన్నీ పూర్తయిన

..మిగతా 2లో

## జూరాలకు పోటెత్తిన వరద... 39 గేట్లు ఎత్తివేత



గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం)ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద నీటి ఉద్ధృతి పోటెత్తింది. ఆదివారం సాయంత్రం జూరాల ప్రాజెక్టు ఎగువ జలాశయాల నుంచి జూరాలకు 5.07 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండడంతో ప్రాజెక్టు 39 గేట్లను ఎత్తి దిగువకు 5.20లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ఎగువన ఉన్న కర్ణాటక జలాశయాల నుంచి వరద ఉధృతిక్రమంగా పెరగడంతో, జూరాల అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులు సమీక్షించి వచ్చిన నీటిని వచ్చినట్లే దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలతో పాటు భీమా నది వరద ఉద్ధృతికి కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చింది. జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.51 మీటర్లు. ప్రస్తుతం 316.910 మీటర్ల వద్ద నీరు ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 9.657 టీఎంసీలు కాగా, ఇప్పుడు 6.569 టీఎంసీల నీరు ఉంది.

### ఛత్ పూజకు

# యునెస్కో గుర్తింపు

### 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 126వ ఎపిసోడ్‌లో ప్రసంగించారు. ముందుగా ఆయన స్వాంతత్ర్య సమరయోధుడు భగత్ సింగ్‌కు నివాళులర్పించారు. భగత్ సింగ్ ప్రతి భారతీయునికి, ముఖ్యంగా దేశంలోని యువతకు స్ఫూర్తిదాయకుడని అన్నారు. ఉరి తీయడానికి ముందు భగత్ సింగ్.. బ్రిటిష్ వారికి ఒక లేఖ రాశారు. 'నన్ను, నా సహచరులను యుద్ధ ఖైదీలుగా చూడాలని నేను కోరుకుంటున్నాను. అందుకే ఉరితీయడంతో కాకుండా నేరుగా కాల్చి చంపడం ద్వారా మా ప్రాణాలను తీయాలి' అని ఆయన కోరారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. లతా మంగేష్కర్ జయంతి కూడా ఈ రోజే కావడంతో ప్రధానమంత్రి ఆమెను స్మరించుకున్నారు. ఆమె పాడిన

..మిగతా 2లో



### టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్

# ఫలితాలు విడుదల

**మొత్తం 783 ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థుల ఎంపిక పూర్తి**

**దసరా పండుగలోపే నియామక పత్రాలు అందించేందుకు ఏర్పాట్లు**

**పరీక్షల తర్వాత 10 నెలల్లోనే ఫలితాలు: టీజీపీఎస్సీ చైర్మన్**

**అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో మెరిట్ జాబితా**

**హైదరాబాద్, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో గ్రూప్-2 ఫలితాలు విడుదలయ్యాయి. ఆదివారం (సెప్టెంబర్28) మధ్యాహ్నం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఫలితాలను విడుదల చేశారు. 783 పోస్టులకు 782మంది ఎంపికయ్యారు. ఒక పోస్టు మాత్రం భర్తీ కాలేదు. టీజీపీఎస్సీ తాజా ప్రకటనతో ఎంపికైన అభ్యర్థుల కుటుం బాల్లో పండుగ వాతావరణం నెలకొంది. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో జరిగిన రాత పరీక్షలకు సుమారు 2.5 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఈ ఏడాది మార్చి 11న జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసిన కమిషన్, ఆ తర్వాత ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు పూర్తి చేసింది. అభ్యర్థులు ఇచ్చిన ఆప్షన్లు, మెరిట్ ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా తుది మెరిట్ జాబితాను రూపొందించింది. ఈ పరీక్షల్లో 600 మార్కులకు గాను అత్యధి కంగా 447.08 మార్కులు నమోదైనట్లు కమిషన్ వెల్లడించింది. ఈ నోటిఫికేషన్ ద్వారా అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్, సబ్-రిజిస్ట్రార్ గ్రేడ్-II, మున్సిపల్ కమిషనర్

..మిగతా 2లో



ఔటర్ రింగ్ రోడ్డు నార్సింగి చౌరస్తా వద్ద బఫర్ జోన్‌లో నిర్మిస్తున్న భారీ భవన నిర్మాణాలు

# మూసి బఫర్ జోన్లో భారీ భవన నిర్మాణాలు

**బఫర్ జోన్‌లో అనుమతులు ఇచ్చిన హెచ్ఎండిఏ అధికారులు**

**ఈ భవన బిల్డర్‌పై ఎందుకు అంత ప్రేమ?**

గండిపేట, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) నగర శివారు నార్సింగి ఔటర్ రింగ్ రోడ్డు చౌరస్తాలో మూసి బఫర్ జోన్ లో భారీ భవన నిర్మాణాలు జరుగుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చెరువులు, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలు చేపట్టడానికి కొత్తగా తెరపైకి తెచ్చిన హైడ్రా ఈ భవన నిర్మాణం పై ఎందుకు యాక్షన్ తీసుకోవటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# చెరువులను కబ్జా చేస్తే తాటా తీస్తా






**మొదటి పేజీ తరువాయి...**

తర్వాత గ్రేటర్ పరిధిలో 100% మురుగు శుద్ధి సాధ్యమవుతుంది.
ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని యు ఎల్ బి ల కోసం 39 కొత్త ఎస్టీపీలు (ప్రస్తుతం శంకుస్థాపన కార్యక్రమం)
మాస్టర్ ప్లాన్ ప్రకారం, 2021లో మురుగు ఉత్పత్తి 1950 ఎంఎల్ డి కాగా, 2036 నాటికి 2800 ఎంఎల్ డి కు పెరుగుతుంది.
మూసీ నది , చెరువుల్లో కాలుష్యం నివారించేందుకు, అమృత్ -2.0 కింద 39 ఎస్టీపీలు (972 ఎంఎల్ డి) మంజూరు అయ్యాయి.
ఇవి 2026 నాటికి పూర్తవుతాయి.
అమృత్ -2.0లో భాగంగా 3849.10 కోట్లు వ్యయంతో 39 ఎస్టీపీలు (972 %మీాణ%) ప్రతిపాదించబడి, నిర్మాణ దశలో ఉన్నాయి. ఇవి %ూ==% పరిధిలోని మురుగు శుద్ధికి ఉపయోగపడతాయి.
దీంతో మొత్తం 2850 %మీాణ% సామర్థ్యం లభిస్తుంది. ఇది 2036 వరకూ అవసరాలను తీర్చగలదు.
మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి %ణూ=% సిద్ధమై ఉంది. అంచనా వ్యయం 4700 కోట్లు.
%ుజఖ=% పరిధిలో 2036 నాటికి 100% మలినజల శుద్ధి లక్ష్యంగా ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది.

**మూసీ నది వెంబడి ఎస్టీపీలు**

NRCD Phase-I (2008-09): 592 MLD
అంబర్‌పేట్ %- 339 మీాణ
నాగోల్ %- 172 మీాణ
నల్లచెరువు %- 30 మీాణ
అత్తాపూర్ %- 51 మీాణ
2024-%25లో నిర్మాణం చేపట్టిన ఉన్న ఎస్టీపీలు: 723 %మీాణ
అంబర్‌పేట్ %- 212.5 మీాణ
నాగోల్ %- 320 మీాణ
నల్లచెరువు %- 86.5 మీాణ
అత్తాపూర్-1 %- 64 మీాణ
అత్తాపూర్-2 %- 40 మీాణ
మూసీ పరిధిలో
%మొత్తం సామర్థ్యం (ప్రస్తుతం): 1315 %మీాణ
%కొత్త ఎస్టీపీలు (ప్రతిపాదనలో): 234 %మీాణ
%నార్సింగీ, సంగం బాపూఘాట్, హైదర్‌శకోట, నల్లచెరువు, పీర్జాదిగూడ, కొర్రేముల
2027 నాటికి మూసీ వెంబడి మొత్తం సామర్థ్యం: 1549 %మీాణ
%మూసీ నది వెంబడి ట్రంక్ లైన్లు వేసి మురుగు ప్రవాహాన్ని ఆపడానికి %ణూ=% సిద్ధమై ఉంది. అంచనా వ్యయం 4700 కోట్లు.




# టీజీపీఎస్సీ గ్రూప్-2 ఫైనల్ ఫలితాలు విడుదల

**మొదటి పేజీ తరువాయి...**

గ్రేడ్-III, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ వంటి కీలక పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎంపికైన వారికి దసరా పండుగకు ముందే నియామక పత్రాలు అందజేయాలని కమిషన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఫలితాల విడుదలపై టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం మాట్లాడుతూ, పరీక్షలు నిర్వహించిన 10 నెలల వ్యవధిలోనే తుది ఫలితాలు ఇచ్చామని, గ్రూప్-1 వివాదం లేకపోయి ఉంటే ఫలితాలు మరింత తొందరగా వచ్చేవని తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల జాబితా, కట్-ఆఫ్ మార్కుల వివరాలు అధికారిక వెబ్‌సైట్ tspsc.gov.inలో అందుబాటులో ఉన్నాయని, అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్‌తో ఫలితాలను చూసుకోవచ్చని కమిషన్ సూచించింది.

# ఛత్ పూజకు యునెస్కో గుర్తింపు

**మొదటి పేజీ తరువాయి...**

దేశభక్తి గీతాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయని అన్నారు. లతా దీదీకి హృదయపూర్వక నివాళి అర్పిస్తున్నానని పేర్కొన్నారు. ఆమె ప్రతి సంవత్సరం తప్పకుండా నాకు రాఖీ పంపేదని ప్రధాని పేర్కొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రధాని మోదీ లెఫ్టినెంట్ కమాండర్ దిల్నా, లెఫ్టినెంట్ కమాండర్ రూపతో సంభాషించారు. ఈఇద్దరు ధైర్యవంతులైన అధికారులను ప్రజలకు పరిచయం చేయాలనుకుంటున్నానని అన్నారు. ఛత్ పూజను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితాలో చేర్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధానమంత్రి మోదీ తెలిపారు. ఛత్ పూజ సూర్య దేవునికి సంబంధించిన పూజ. భక్తులు అస్తమించే సూర్యుని ముందు ప్రార్థనలు చేస్తారని ప్రధాని వివరించారు. ఈ పండుగ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతోందన్నారు. ఛత్ పూజ దీపావళి తర్వాత వచ్చే ముఖ్యమైన పండుగ. భారత ప్రభుత్వం చేసిన ప్రయత్నాల కారణంగా, కోల్‌కతా దుర్గా పూజ కూడా యునెస్కో జాబితాలో భాగమైంది. మన సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు లభిస్తే, ప్రపంచం కూడా వాటి గురించి తెలుసుకుంటుందని మోదీ పేర్కొన్నారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న కొన్ని ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలను కోరారు. గత 11 ఏళ్లలో దేశ ప్రజలలో ఖాదీపై ఆకర్షణ గణనీయంగా పెరిగిందన్నారు. మన చేనేత, హస్తకళల రంగం కూడా గణనీయమైన మార్పులను చూస్తోందన్నారు. ఇదే కార్యక్రమంలో 100 ఏళ్ల ఆర్‌ఎస్‌ఎస్ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని ప్రధానమంత్రి మోదీ ప్రశంసించారు. త్యాగం, సేవా స్ఫూర్తి, క్రమశిక్షణ సంఘ్‌కున్న నిజమైన బలమని ప్రధాని అన్నారు. లక్షలాది మంది స్వచ్ఛంద సేవకులు తమ ప్రతి ప్రయత్నంలో దేశం ముందు అనే స్ఫూర్తితో ముందడుగు వేస్తారని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



ఔషపూర్ పాఠశాల ఆవరణలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న భవాని స్వాములు

# దేవి దేవీ నవరాత్రి ఉత్సవాల్లో చండీమాతగా అమ్మవారి దర్శనం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్ మున్సిపల్) ఔషపూర్ సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఔషపూర్ పాఠశాల ఆవరణలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా ఔషపూర్ కు చెందిన భవాని మాతలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత భక్తులకు చండీమాతగా దర్శనం ఇవ్వడం భవానీలు అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో పొన్నాల కొండల్ రెడ్డితో పాటు భవాని దీక్ష సాములు, మాతా స్వాములతో పాటు పూజారి సాకేతి శర్మ తదితరులు పాల్గొన్నారు.



దుర్గామాత వేడుకల్లో పాల్గొన్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

# దేవుళ్లను పూజించటంతోనే మానసిక ప్రశాంతత: ఎంపీ ఈటల రాజేందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మల్కాజిగిరి) సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) దేవుళ్లను పూజించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. శనివారం అల్వాల్ లోతుకుంట లోని బాని సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుళ్లను పూజించడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. తెలంగాణలో కన్నుల పండుగగా దుర్గామాత వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉత్తర దక్షిణ భారతదేశ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా దుర్గామాత వేడుకలు జరుపుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమం ఐదు రోజులపాటు ఉ ంటాయని కార్యక్రమ నిర్వాహకులు వెల్లడించారు. ఈ ఈ కార్యక్రమంలో బాణీ సంఘం సభ్యులు బాబీ, కార్యనిర్వాహణాధికారి ఆశిష్, బోస్, బిజెపి నాయకులు చింతల మాణిక్య రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కార్తీక్ గౌడ్, అనిల్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ లో హనుమాన్ దేవాలయం లో జే ఎం వై ఏ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపానికి స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జే యం వై ఏ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని గౌతమ్ నగర్ కాలనీ పెద్దలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ దుర్గామాత అమ్మవారు శక్తి స్వరూపులని, అమ్మవారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, శశి, బాగయ్య, శంకరయ్య, ఎల్లయ్యా గౌడ్, సుశాంత్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.




ఘట్కేసర్ లో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తాం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (ఘట్కేసర్) సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తామని దళిత సంక్షేమ సంఘం తెలంగాణ అధ్యక్షుడు గద్దల రవి అన్నారు. శుక్రవారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి 23వ వారం నిత్య పూలమాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రోజు ముఖ్య అతిథులుగా దళిత సంక్షేమ సంఘం తెలంగాణ అధ్యక్షుడు గద్దల రవి కుమార్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామాలలో ఉన్న ప్రజలకు అంబేద్కర్ అంటే తెలియని వాళ్ళు లేరు. చదువుకుంటేనే జ్ఞానం వస్తుందని, జ్ఞానం వస్తేనే మన హక్కులపై పోరాటం చేయడానికి వీలుగా ఉ ంటుందన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాలు ఉన్నాయని గుర్తు చేశారు. విద్యావంతులైన ప్రతి ఒక్కరు జ్ఞానవంతులు గాని తయారుచేసి జ్ఞానవంతమైన సమాజం కోసం పాటుపడాలని చెప్పారు. అందరికీ సమాన హక్కుతో పాటు ఓటు హక్కును కల్పించిన ఘనత బాబా సాహెబ్ అంబేద్కర్ కె దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ఘట్కేసర్ అధ్యక్షుడు మేకల దాస్, గ్యార వెంకటేష్, కె నర్సింగ్ రావు, కె సత్యం, ఘట్కేసర్ అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఇరిటం శ్రీనివాస్ పోచారం మున్సిపాలిటీ టిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మీసాల రాజేష్ కుమార్, చల్లాపురం నారాయణ, కడప రవి, బి గణేష్, సి నిఖిల్, డి ముఖేష్, లలిత, బొడ్డు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ నగర్ లో ఏర్పాటు చేసిన దేవి నవరాత్రి ఉత్సవాలలో పూజలు చేసిన దృశ్యం

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు ఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి (జవహర్ నగర్ కార్పొరేషన్) సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం ) దేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని పూజలు చేయడం వలన కోరికలు నెరవేరుతాయని బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ఏనుగు సుదర్శన్ రెడ్డిలు అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని అంబేద్కర్ నగర్లో బిజెపి నాయకులు అనిల్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు మేడ్చల్ కాంటెస్ట్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి పూజలు చేయడం వలన కోరిన కోరికలు నెరవేరుతాయని వారు అన్నారు. అమ్మవాళ్లను కొలిచి మొక్కే ఆనవాయితీ అనాదిగా వస్తుందన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు పాల్గొనడం విశేషం అన్నారు. పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని వారు నిర్వాహకులకు సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మహేందర్ యాదవ్, పశ్చిమ తూర్పు అధ్యక్షులు కమలాకర్, జోగారావు, బిజెపి సీనియర్ నాయకులు వెంకన్న, రాజు, డాక్టర్ యాదగిరి, మైపాల్ రెడ్డి, బాలు నాయక్, అశోక్, శ్రీను, శ్రీధర్, వంశీ, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో వైభవంగా జరుపుకునే పండుగ దుర్గామాత పండుగ

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



మచ్చ బొల్లారంలో దుర్గామాత వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మల్కాజిగిరి) సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) తెలంగాణలో ఎంత వైభవంగా జరుపుకునే పండుగని దుర్గామాత పండుగ అంటారు. శనివారం మల్కాజ్గిరి నియోజకవర్గం అల్వాలలోని మచ్చ బొల్లారం గణేష్ ఎన్క్లేవ్ లో కాలనీవాసులు ఆధ్వర్యంలో దుర్గామాత వేడుకలు జరుపుకుంటున్నారు. ఈ పూజా కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి తో పాటు తోట దశమంత రెడ్డిలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీనివాస్ గౌడ్, కృష్ణమోహన్, రామ్మూర్తి, శ్రీనివాస్ నాయక్, జి శ్రీనివాస్ గౌడ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# నాలా పర్మిషన్ లేకుండానే ఇండ్ల నిర్మాణాలు

### ఇండ్లు కట్టుకున్నా నేటికి రైతుభరోసా డబ్బులు జమ

### పట్టించుకోని అధికారులు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్28 (నమస్తే ఉదయం) అడ్డగోలుగా పుట్టుకొస్తున్న అక్రమ వెంచర్లతో అటు ప్రభుత్వానికి, ఇటు కొనుగోలుదారులకు ఇక్కట్లు తప్పడం లేదు. అనుమతులు ఉంటేనే స్థానిక గ్రామ పంచాయతీ నుంచి ఇంటి నిర్మాణానికి వీలవుతుంది. ముందుగానే ప్లాట్లు అమ్మేస్తూ ఆ తరువాత అనుమతుల కోసం కష్ట పడాల్సి వస్తోంది. గద్వాల్ నియోజకవర్గంలో అనేక చోట్ల అనుమతులు లేకుండానే వెంచర్లు పుట్టుకొస్తున్నాయి. నాలా (నాన్ అగ్రికల్చర్ ల్యాండ్స్ అసెస్మెంట్ యాక్ట్)గా మార్చకుండానే క్రయ విక్రయాలు సాగుతున్నాయి. సాగు భూములనే అమ్ముతూ నివాస స్థలాలుగా మార్చుతున్నారు.

**నో పర్మిషన్..**

వ్యవసాయ భూముల్లో వెంచర్ వేయాలంటే ముందుగా నాలా కన్వర్షన్ చేయాలి. ఇందుకోసం మార్కెట్ వాల్యూలో 6 శాతం స్టాంప్, డ్యూటీ రూపంలో కట్టాల్సి ఉంటుంది. రోడ్లు కాకుండానే పంచాయతీ అవసరాల కోసం 10 శాతం ల్యాండ్ వదిలేయాల్సి ఉంటుంది. కానీ ఇవేమీ లేకుండానే కేటిదొడ్డి మండల కేంద్రంలో అడ్డగోలుగా అగ్రిమెంట్ లతో ఇండ్ల నిర్మాణాల కోసం ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారు. కేటిదొడ్డి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 9అ, 10 అ లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ప్లాట్ల చేసి విక్రయాలకు పాల్పడుతున్నారు. ఇప్పటికీ నాలా కన్వర్షన్ తీసుకోలేదని సమాచారం. ఆయా సర్వే నెంబర్లలో ఉన్న భూమి భూభారతీ పోర్టల్ ఇప్పటికే వ్యవసాయ భూములుగానే దర్శనమిస్తున్నాయి. కానీ వెంచర్ నిర్వాహకులు తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని చెబుతుండడం గమనార్హం. అయితే భూభారతీ పోర్టల్ లో వ్యవసాయ భూములని చూపిస్తుండడం, నాలా కన్వర్షన్ కాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అయితే వెంచర్ నిర్వహకులు నాలా కన్వర్షన్ చేసుకొని, వెంచర్ కు అనుమతులు తీసుకుని ఉంటే ధరణి పోర్టల్ లో వ్యవసాయ భూములని దర్శనమివ్వడం పై ప్లాట్ల కొనుగోలు దారుల్లో అయోమయం నెలకొంది. కాగా ఇప్పటికే ఈ వెంచర్ లో ప్లాట్లను కొనుగోలు చేసిన అనుమానాలను ఇటు వెంచర్ నిర్వహకులు లేదా రెవెన్యూ అధికారులు నివృత్తి చేయాల్సిన అసవరం ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**చర్యలు శూన్యం**

గద్వాల్, ధరూర్ కేటిదొడ్డి మండలాలో రహదారుల వెంట నెలకొల్పిన వెంచర్లకు ఎలాంటి అనుమతులు లేకపోయినా అటు పంచాయితీ అధికారులు, ఇటు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారు. అనుమతులు తీసుకోకుండానే అక్రమంగా వెంచర్లు వేసి రియల్ ఎస్టేట్ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. వెంచర్లలో ప్లాట్లు కొనుగోలుచేసిన వారికి పట్టా భూములుగానే రిజిస్ట్రేషన్‌లు చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. అమాయకులు సైతం కొనుగోలు చేసి తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రాజేంద్రనగర్‌లో భగత్ సింగ్‌కు నివాళులు

బుద్వేల్, సెప్టెంబరు 28 (నమస్తే ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో ఆదివారం భగత్ సింగ్ 118వ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. సీపీఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుద్వేల్ లోని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కన్యగారి నర్సింహ్మారెడ్డి, విద్యార్థి సంఘం నాయకులు జి.సత్యం, సయ్యద్ అబ్దుల్, నవాజ్ మహ్మద్, ఇస్మాయిల్, అంజనేయులు, కొండన్న, సురేశ్, శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

**మైలార్దేవుపల్లిలో...**

మైలార్దేవుపల్లి డివిజన్-2 అధ్యక్షుడు సూరెడ్డి వినయ్ రెడ్డి అధ్వర్యంలో ఆదివారం మైలార్దేవుపల్లి లో భగత్ సింగ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో నాయకులు అడికె రాజు, బొమ్మరాజు నర్సింహ్మ, నెరుట్ల జగన్, సేడెం వెంకటరమణ గుప్తా, రామారావు, కిరణ్, శేఖర్, చంద్రశేఖర్, సోఫాన్ లు పాల్గొన్నారు.



సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యాలయం లో భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న కన్యగారి నర్సింహారెడ్డి, తదితరులు



కాటేదాన్ లో భగత్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సూరెడ్డి వినయ్ రెడ్డి, అడికె రాజు తదితరులు



దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజు అర్ధనారీశ్వరీ అలంకారంలో శ్రీ అంబ భవాని మాత...



దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజు శ్రీ మహా చండీ దేవి అలంకారంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి మాత..



దేవీ శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజు అర్ధనారీశ్వరీ అలంకారంలో శ్రీ అంబ భవాని మాత

## కొత్తకోట పట్టణ కేంద్రంలో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

కొత్తకోట, సెప్టెంబర్ 28(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో గల శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు అమ్మవారిని అర్ధనారీశ్వరి అవతారంలో అలంకరించి వైశ్య సంఘం ప్రతినిధులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.



హైదర్ గూడ పోచమ్మ దేవాలయం వద్ద బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

## ఘనంగా దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు

బుద్వేల్, సెప్టెంబరు 28 (నమస్తే ఉదయం) : దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా ఆదివారం హైదరూడ శ్రీ పోచమ్మ దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, చెట్టిగారి చిన్న, మ్యాడం రామేశ్వర్ రావు, రావుల జంగయ్య, పుల్లారెడ్డి, హరినాథ్, ముఖేశ్, ఎం.బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్ లో....

దేవీ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా శనివారం రాత్రి రాజేంద్రనగర్ శాంతినగర్ లో కొలువు శ్రీ మహాలక్ష్మీ అవతారంలో కొలువుదీరిన అమ్మవారికి బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీదర్ పూజలు చేశారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పూజలలో బస్తీ పెద్దలు కప్పె నాగేశ్, వై.చిన్మయానంద స్వామి. ఈ వేణుగోపాల్, కె. మురళీకృష్ణ, వైగోపాల్, రఘువరన్ రెడ్డి, కె.శ్రీధర్, కె. రమేశ్, కె.శశిధర్. కె.ధన్ రాజ్, కె. మహేశ్, తదితరులు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ శాంతి నగర్ లో అమ్మవారిని దర్శించుకున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

# శ్రీ పోచమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి



భక్తులకు భోజనం వడ్డిస్తున్న కార్తీక్ రెడ్డి



ఆలయం వద్ద స్థానిక నాయకులతో కార్తీక్ రెడ్డి



శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కార్తీక్ రెడ్డి

### రాజేంద్రనగర్ బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) శ్రీ పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి అన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని హైదర్గూడా పోచమ్మ దేవాలయంలో నిత్యాన్నదానం కనుల పండుగగా నవరాత్రి ఉత్సవాలు అన్నదాన కార్యక్రమంలో కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు. అత్తాపూర్ డివిజన్లోని హైదర్ గూడ పోచమ్మ దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. తొమ్మిది రోజులపాటు నిత్యాన్నదానం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం జరుగుతున్న లలిత సహస్రనామ కుంకుమార్చన లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు. , ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నేత, రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు కొలను సుభాష్ రెడ్డి, చిట్టి గారి రమేష్, మేడం రామేశ్వరరావు, కొండమీది హరినాథ్ , వెంకటేష్, సదా తదితరులు పాల్గొన్నారు. ఆదివారం అమ్మవారికి పల్లకి సేవ ఘనంగా జరిగింది.. ఈనెల 29న సోమవారం రోజు సాయంత్రం 6 గంటలకు అమ్మవారికి మంగళహారతి నీరాజనం ఉంటుందని ఆలయ ధర్మకర్త చెట్టి గారి నరేందర్ తెలిపారు. ప్రతిరోజు జరుగుతున్న అన్నదానంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారన్నారు.



గ్రూప్-1 సిటిఓ (కమర్షియల్ టాక్స్ ఆఫీసర్)గా ఎంపికైన శివశంకర వరప్రసాద్

## సిటిఓ (కమర్షియల్ టాక్స్ ఆఫీసర్)గా ఎంపికైన విలేఖరి కుమారుడు

జనగామ, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం): జనగామ పట్టణానికి చెందిన సీనియర్ విలేకరి తగరపు నర్సింహులు , పద్మల మూడో కుమారుడు తగరపు శివశంకర వరప్రసాద్ (24) తెలంగాణ ప్రభుత్వ గ్రూప్-1 ఫలితాల్లో జిఆర్ఎల్ - 330వ ర్యాంకు సాధించి, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ (సిటిఓ)గా ఎంపికయ్యారు. శివశంకర వరప్రసాద్ తన ప్రాథమిక , ప్రాథమికోన్నత విద్యను పట్టణం లోని సెయింట్ ఫాల్స్ హై స్కూల్‌లో, ఇంటర్మీడియట్ విద్యను ఏబీవీ జూనియర్ కాలేజీలో పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో బిఈ లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. శివశంకర వరప్రసాద్ ఎలాంటి కోచింగ్ లేకుండా, మొదటి ప్రయత్నంలోనే నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా జిఆర్ఎల్ -330వ ర్యాంకు సాధించి ఎంపికైనారు. సెప్టెంబర్ 27 (శనివారం) హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన గ్రూప్-1 నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన సిటిఓ (కమర్షియల్ టాక్స్ ఆఫీసర్)గా నియామక పత్రం అందుకున్నారు.




## తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరమ్ జిల్లా కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్షుడిగా చింత రాంనర్సయ్య

జనగామ,సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం): జిల్లా జేఏసీ చైర్మన్, టిఎన్జిఓ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ ఆధ్వర్యంల టిఎన్జిఓ జిల్లా కార్యాలయం లో శనివారం సాయంత్రం తెలంగాణ వసతి గృహ అధికారుల ఫోరమ్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. ఈ ఎన్నికకు కె. సంపత్ కుమార్ టిఎన్జిఓ ఉపాధ్యక్షులు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా, తెలంగాణ వసతి గృహ అధికారుల జిల్లా ఫోరం అధ్యక్షులుగా చింత రాంనర్సయ్య, కార్యదర్శిగా జి. మల్లు, కోశాధికారిగా యండి మొయిన్, అసోసియేట్ ప్రెసిడెంట్ గా డి. దేవేందర్, ఉపాధ్యక్షులుగా సిఎచ్. యాకయ్య, ఆర్. అనిల్, బి. తిరుమల, జాయింట్ సెక్రెటరీగా ఎ.సృజన, ఎం అనిత, ఎన్. నిర్మల, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా జి మహేందర్, పబ్లిసిటీ సెక్రెటరీగా ఎం.వెంకటేష్, ఈసి మెంబెర్స్ గా సంజీవ, ఆర్. మదర్, జి. ప్రమీల, ఎ.రాంప్రసాద్, పి. పూర్ణచందర్ లను ఏకగ్రీవంగా గా ఎన్నికున్నారు. ఈ సందర్భంగా టిఎన్జిఓ జిల్లా అధ్యక్షుడు ఖాజా షరీఫ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జిల్లాలో మీ వంతుగా విధిని సక్రమంగా నిర్వహించి అనంతరం హక్కుల కోసం పోరాటం చేయాలని అందరు కలసి ఐకమత్యం తో పని చేయాలని సంఘం ఏ పిలుపు ఇచ్చిన పని చేయాలని తెలియజేశారు.జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ... సంఘానికి ప్రతి ఒక్కరు తమ వంతు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో టిఎన్జిఓ యూనియన్ జనగాం జిల్లా కార్యదర్శి పెండెల శ్రీనివాస్, టిఎన్జిఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, కోశాధికారి హఫీజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, జిల్లా లోని వార్డెన్ లు పాల్గొన్నారు

## సద్దుల బతుకమ్మ పండగ ఈ రోజా? రేపా?

### అయోమయం చేస్తున్న బ్రాహ్మణ పంతుళ్లు..

### ప్రజలు రెండు రోజులు బతుకమ్మ పండుగ జరుపు కోనున్నారా..?



జనగామ, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ పండుగను ఈ రోజు (సోమవారం) జరుపుకోవాలా..? లేదా రేపు (మంగళవారం) జరుపుకోవాలా..? అనే సందేహంలో బ్రాహ్మణ పంతులు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం రేపు (మంగళవారం) నిర్వహించాలని అధికారికంగా జీవోను జారీ చేశారు. మరో వైపు బ్రాహ్మణ పంతులు ఈ రోజు (సోమవారం) సద్దుల బతుకమ్మ పండుగను నిర్వహించాలని ప్రచార మాధ్యమల ద్వారా ప్రకటిస్తున్నారు. ఎంగిల్ పూల బతుకమ్మ గత ఆదివారం జరుపున్నకున్న నేపథ్యంలో సోమవారం నాటికీ తొమ్మిది రోజులు అవుతుందని , అందుకే ఈ రోజు జరుకోవాలని బ్రాహ్మణులు చెబితే.. ప్రభుత్వం మాత్రం తొమ్మిది రోజులు నిండి 10వ రోజు పండుగ జరుపుకోవాలని రేపు (మంగళవారం) సద్దుల బతుకమ్మ పండగ ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కూడా బ్రాహ్మణ పంతుళ్లు స్పెషల్ ఆఫీసర్లుగా ఉన్నారు మరి ప్రభుత్వం దగ్గర ఉండే బ్రాహ్మణ పంతులు చెప్పేది కరెక్టా..? భయట గుడులల్లో ఉండే బ్రాహ్మణ పంతులు చెప్పేది కరెక్టా...? అని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా.. బతుకమ్మ పండుగ నిర్వహణ పై కూడా స్పష్టత లేకపోవడం విడ్డురంగా ఉందని గుస గుసలు వినపడుతున్నాయి.



ప్రేమావతీ పేట్ లో జరిగిన దసరా ఉత్సవం లో పాల్గొన్న ఆర్ ఎస్ ఎస్ సభ్యులు

## ప్రేమావతిపేట్‌లో దసరా ఉత్సవం

బుద్వేల్, సెప్టెంబరు 28 (నమస్తే ఉదయం): ప్రేమావతి పేట్ బస్తీలో ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా షాహిన్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ అనిల్ కుమార్ పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఆర్ఎస్ఎస్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని గుర్తు చేశారు. స్వయం సేవకులు యొక్క కృషి కారణంగానే దేశంలో ఎన్నో మార్పులు చూసామని, ఇది చాలా గర్వకారణం అన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ్ బౌద్ధిక ప్రముఖ గరుడ విజయ్ కుమార్ హాజరై ప్రసంగించారు. అందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు . దుర్గామాత స్వరూపమే భారతమాత అని గుర్తు చేశారు. వందేమాతర గేయం లో బంకిన్ చంద్ర చటర్జీ భారతమాతను దుర్గామాత స్వరూపంగా దశ ప్రహరణ దారిని అని కీర్తించాడన్నారు . విజయదశమి యొక్క విశిష్టతను పురాణంలో మహిషాసుర మర్దని సంహారం శక్తి ఉద్భవం దుర్గామాత వివిధ రూపాల గురించి అదేవిధంగా చెడు పైన మంచి విజయం అసుర శక్తి పైన దైవ శక్తి విజయంగా కీర్తించారని తెలిపారు. ఆర్ఎస్ఎస్ 1925వ సంవత్సరంలో డాక్టర్ కేశవరావు బలిరాం పంత్ హెడ్గేవర్ వారు స్థాపించారని పేర్కొన్నారు. భారతదేశం వేల సంవత్సరం బానిసత్వంలోకి వెళ్లడానికి అనైక్యత కారణమని హిందువులని సంఘటిత పరచడం కోసం కోసం రాష్ట్రీయ స్వయంసేవక సంఘం గత వంద సంవత్సరాలుగా పనిచేస్తుందన్నారు. సమాజం లో పంచపరివర్తన్ రావాలని, సంఘ కార్యం ఈశ్వరియా కార్యం అని చెప్పారు.


## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అల్లాపూర్ డివిజన్ నవదుర్గ యూత్ అసోసియేషన్ పన్నాల రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకుడు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, గోపి, కమిటీ సభ్యులు శేషారావు, అంజి, చిన్న, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారి ఆరాధనతో మనోధర్యం పెరుగుతుంది

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) దుర్గామాత అమ్మవారిని ఆరాధించడంతో మనోధర్యం పెరుగుతుందని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బాలానగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద అమ్మవారి అలంకరణ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎలిజాల యాదగిరి, సింగజోగి రామేశ్వర్, సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ నిర్వాహకులు టింకు గౌడ్, దాస్ గౌడ్, అక్షయ గౌడ్, సాయికుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంతో మహిమాన్వితమైన అమ్మవారిని భక్తితో సేవిస్తే కష్టాలు తొలిగిపోతాయి

### దేవి కటాక్షంతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని: టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బాలానగర్ డివిజన్ లోని పలు ఉత్సవ కమిటీల ఆహ్వానాల మేరకు మండపాలలో ఏర్పాటు చేసిన దుర్గమాత అమ్మవారిని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నసమారాధన కార్యక్రమాన్ని సత్యం శ్రీరంగం చేతులమీదుగా ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు అందించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దసరా నవరాత్రుల సందర్భంగా ప్రజలు ఆచార సంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలను శ్రద్ధగా నిర్వహిస్తున్న తీరును అభినందించారు. స్థానిక యువత, కాలనీ వాసులు ఎంతో శ్రద్ధగా, భక్తి భావంతో మాత ఉత్సవాలను జరుపుకుంటున్న తీరు ప్రశంసనీయం అని పేర్కొన్నారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని, ప్రజలందరికీ ఐశ్వర్యం, ఆరోగ్యం, అభివృద్ధి కలగాలని తల్లిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, శితల్ రాజ్ పురోహిత్, మహేందర్, హేమంత్, శేఖర్ గజానంద్, అనీష్ రెడ్డి, శంకర్, శామ్యూల్, రాఖీ, కృపాకర్, సరోజ, ఎడ్ల రమేష్, ఎడ్ల మనోజ్, అనిల్, భాస్కర్, ప్రశాంత్, లడ్డు, కిషోర్, రాజేష్, అనురాధ, శిరీష, మౌనిక స్థానిక నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లి నియోజక వర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోగల దత్తాత్రేయ కాలనీలోని యాదగిరి శ్రవణ్ మిత్రబృందం ఏర్పాటుచేసిన దుర్గామాత మండపాన్ని దేవి నవరాత్రుల భాగంగా అమ్మవారిని బోయ కిషన్ దుర్గేష్ తోఫాటు జిల్లా గణేష్ నేత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. తదనంతరం వారి చేతుల అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ అమ్మవారి కృపతో ప్రజలందరికీ శుభాలు, విజయాలు కలగాలని తెలంగాణ ప్రాంతంలో దేవి నవరాత్రులతో ఫాటు మహిళలు అందరూ తీరొక్క పూలతో బతుకమ్మ సంబరాలు జరపటం అనవాహితి అని నేడు జరుపుకునే సద్దుల బతుకమ్మ పండుగకు వారందరి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవానిలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం:

### సమీర్ ముజాహీద్



ధరూర్ సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం)క్రీడలు దేహ ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సమీర్ ముజాహీద్ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని ఆదివారం ధరూర్ మండల పరిధిలోని ఉప్పేర్ గ్రామంలో జిల్లా స్థాయి టోర్నమెంట్ ను గ్రామ పెద్దలు అంజిరెడ్డి, పెద్ద హన్మంతురెడ్డి, మదన్ లాల్ , సమీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు, సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందన్నారు. క్రీడలు దేహదారుఢ్యానికి దోహదం చేస్తాయన్నారు. అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడి, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. ఓటమి గెలుపునకు నాంది పలుకుతుందని గుర్తుచేశారు. ఈ క్రీడా పోటీల్లో మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి.



బతుకమ్మ ల నిమజ్జనానికి పెద్ద తాళ్ళ కుంటలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

## పెద్ద తాళ్లకుంట వద్ద బతుకమ్మ నిమజ్జనాల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలి

బుద్వేల్, సెప్టెంబరు 28 (నమస్తే ఉదయం) : హైదర్ గూడ శివానగర్ ను ఆనుకుని ఉన్న పెద్ద తాళ్ల కుంట లో బతుకమ్మల నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ పనులను ఆదివారం స్థానిక నాయకులు పరిశీలించారు. బతుకమ్మ వేడుకల సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండ అధికారులు సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెద్ద తాళ్లకుంట వద్ద వీధి దీ పాలు ఏర్పాటు చేయాలన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కొండమీది హరినాథ్, మోంద్ర నర్సింహ్మా, ఎన్. మల్లారెడ్డి, షాబాద విజయ్ కుమార్ , సాయి యాదవ్, పుస్తకాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## నంది ముస్లాయిగూడలో దసరా మహెూత్సవాలు

కిషన్ బాగ్,సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) నంది ముస్లాయిగూడలో ఆదివారం వైభవంగా శ్రీ దేవి శరన్నవ రాత్రి మహెూత్సవాలు జరిగాయి. పూజ కార్యక్రమం,అన్నదాన కార్యక్రమంలో కిషన్ బాగ్ డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షులు సాయి కిరణ్,ఎస్ సి ఆర్ సి సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.



## పాతబస్తీలో వైభవంగా బెంగాలీ దసరా మహెూత్సవాలు



చార్మినార్,సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) పాతబస్తీలో చార్ కమాన్ బెంగాలీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా బెంగాలీ దసరా మహెూత్సవాలు జరుగుతున్నాయి. చార్మినార్ నుంచి శ్రీదుర్గా మాతా విగ్రహాన్ని ఉరేగింపుగా తీసుకెళ్లి ఘన్సీబజార్ బజార్ లోని పి. సత్యనారాయణ భవనంలో ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు.కాగా బెంగాలీలు ఎక్కువగా ఉన్న కొకరివాడి.షక్కర్ కోట,చెలాపుర, ఆనంద గల్లీ,చార్ కమాన్ ప్రాంతలలో. ఘనంగా దసరా మహెూత్సవాలు జరుగుతున్నాయి.

## ప్రధాని నరేంద్రమోడీ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకిస్తున్న బీజేపీ నాయకులు

బుద్వేల్, సెప్టెంబరు 28 (నమస్తే ఉదయం): ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆలోచన విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లి భారత్ ను ప్రపంచదేశాలలో అగ్రగామి దేశంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డిలు అన్నారు. బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం హైదర్ గూడ లో బీజేపీ నాయకురాలు మేకల వనితా దామోదర్ రెడ్డి నివాసంలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ, నిస్వార్థంగా దేశ సేవ లో పాలు పంచుకుంటున్న ప్రధాని నరేంద్రమోడీ ఆశయాలను ప్రజలలోకి తీసుకువెళ్లి అఖండ భారత్ గా భారతదేశాన్ని నిలపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యువమోర్చా నాయకులు బొక్క బాల్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కోరని సదానంద్ , డి.సత్యనారాయణ ముదిరాజ్, నాయకులు మల్లేశ్ చారి, సులిగె విఠల్, గడీల పద్మావతి, సరితారెడ్డి, వాసు, శ్రీకాంత్ రెడ్డి, బండారి బాలక్రిష్ట, యు.పవన్ రాజ్, యాదయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎస్ఎస్ ఉత్సవాలలో మాట్లాడుతున్న ప్రభాకర్ రెడ్డి



భారత్ మాత చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రభాకర్ రెడ్డి



ఉత్సవాలలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు

## హిందూ ధర్మాన్ని రక్షించడంలో ఆర్ఎస్ఎస్ కీలకపాత్ర: ఎద్దుల ప్రభాకర్ రెడ్డి

### బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తిలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ బుద్వేల్ రైల్వే స్టేషన్ శ్రీ సాయి మోడల్ స్కూల్ ఆవరణలో ఆజాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్టీసీ రిటైర్డ్ కంట్రోలర్ ఎద్దుల ప్రభాకర్ రెడ్డి ,ముఖ్య వక్త చార్మినార్ బాగ్ బౌద్ధిక్ ప్రముక్ రాచమల్ల నిఖిల్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎద్దుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... 1925 సంవత్సరంలో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు చేసుకోవడం గర్వంగా ఉందని చెప్పారు. నాగపూర్ లో ప్రారంభమై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఈరోజు దేశ వ్యాప్తంగా విస్తరించడం అనేక మంది స్వయంసేవకులు ప్రాణత్యాగ ఫలితమే అని కొనియాడారు మన హిందూ ధర్మాన్ని రక్షించడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ కార్యకర్తలు ముందు వరుసలో ఉంటారని దేశానికి ఎటువంటి ఆపద వచ్చిన స్వయం సేవలు రక్షిస్తారని తెలిపారు. ముఖ్య వక్త చార్మినార్ బాగ్ బౌద్ధిక్ ప్రముక్ రాచమల్ల నిఖిల్ రాజ్ మాట్లాడుతూ... శతాబ్ది ఉత్సవంలో ప్రతి కార్యకర్త ప్రతి హిందువు ఇంటికి వెళ్లి పంచ పరివర్తన్ ముఖ్య ఉద్దేశాని వారికి తెలియజేసి హిందూ శక్తిని ఐక్యతన నిరూపించాలన్నారు. కులాల ఆధారంగా హిందూ సమాజాన్ని విడదీసే కుట్ర జరుగుతుందని వాటిని అడ్డుకునాలని కోరారు.ఈ కార్యక్రమంలో బస్తీ కి చెందిన స్వయం సేవకులు , సీనియర్ జర్నలిస్ట్ ఎద్దుల సుజీవన్ రెడ్డి, శ్రీకాంత్ ,భరత్, ఉదయ్, బాలక్రిష్ణ రెడ్డి, అజయ్, రాకేష్ , బస్తీ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుద్వేల్ రైల్వే స్టేషన్ బస్తీలో ఘనంగా మహా చండీహెూమం.. అన్నదానం

### పాల్గొన్న పలువురు దంపతులు.. అన్నదాన దాతకు ఘన సన్మానం



హెూమంలో పాల్గొన్న భక్తులు

రాజేంద్రనగర్ సెప్టెంబర్ 28(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి లోని బుద్వేల్ రైల్వే స్టేషన్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతు న్నాయి. ఆదివారం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన అమ్మవారు మహా చండీ అమ్మవారిగా భక్తులకు దర్శనమిచ్చింది.వేద పండితులు ఆధ్వర్యంలో చండీహెూమం ఘనంగా జరిగింది.గణపతిపూజ, పుణ్యాహవచనం అనంతరం అమ్మవారికి చండీ,సప్తసతి పారాయణలు, మూలమంత్రజపములు పఠించారు. పవిత్ర హెూమ గుండంలో పలువురు దంపతుల చేత సుగంధద్రవ్యాలను అర్పించి పూర్ణాహుతి గావించారు. చతుర్వేదపండితుల వేదాశీర్వచనాలు అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలు అందజేశారు.పూల లావణ్య, వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూల అనసూజ, సతయ్య జ్ఞాపకార్థంగా అన్నదానం నిర్వహించారు.



భక్తులు పెద్ద ఎత్తున్న పాల్గొని అన్నప్రాదాన్ని స్వీకరించారు.అనంతరం అన్నదాన ప్రభువు పూల వెంకటేష్ కుటుంబం సభ్యులను బస్తి పెద్దలు మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, కుమార్ యాదవ్, రాజు,కరుణాకర్ గౌడ్ తదితరులు ఘనంగా సన్మానించి అభినందించారు.అమ్మవారి ఆశీస్సులు అన్నదాత పై ఉండాలని గత రెండు సంవత్సరాలుగా అన్నదానం చేస్తూ దాతృత్వాన్ని చాటుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733